
# ప్రియురాలు ఎంత కఠినం

వీటూరి భాస్కరమ్మ



**అ**దో డిగ్రీ కాలేజి. రంగు రంగుల దుస్తులు ధరించి సీతాకోక చిలుకల్లా అమ్మాయిలూ, ఫ్రెండ్స్‌తో జోక్స్ కట్ చేస్తూ అమ్మాయిలకేసి ఓరచూపులు విసుర్తూ అబ్బాయిలూ ఆవరణ అంతా నిండి వున్నారు.

తెలుగు లెక్చరర్ ప్రవీణ్ అప్పుడే గేటు దాటి లోపలకు అడుగు పెట్టాడు.

"**సుం**దూ!' అడుగో మన ప్రవరాఖ్యుడు వస్తున్నాడు'' అంది మల్లిక చిన్నగా.

సుందరి ఓరగా అటువైపు చూసింది. ఎటూ చూడకుండా తల వంచుకుని నడుస్తున్న అతడిని చూస్తుంటే ఆమెకు మంటగా వుంది.

పొగరుగా తల ఎగరేసింది సుందరి. 'ఎంత మంది అబ్బాయిలు తన కటాక్ష వీక్షణాల కోసం పడి గాపులు పడటం లేదు? మరెందరు తను ఒక్క మాట

## మాధురి అమెరికా రహస్యం

**ఇదేదో సినిమా టైటిల్ అనుకుంటే పొరపాటే. ఈమధ్య గజగామిని మాధురీ దీక్షిత్ అమెరికా వెళ్లి వచ్చింది. అదీ ఒకే నెలలో రెండుసార్లు. అంత బిజీగా వెళ్లి రావాల్సిన అవసరం ఏం వచ్చిందబ్బా? ఏమిటా 'అమెరికా రహస్యం' అని తెలిసిన వారు గుసగుస లాడుతున్నారుట. (హుస్సేన్‌కి ఇవి వినిపించాయో లేదో పాపం) ఇంతకీ ఎందుకెళ్లిందబ్బా అంటే, ఎవరినన్నా అమెరికా దేశీయుణ్ణి పెళ్లి చేసుకోవడానికని కొందరూ, ఏకంగా ఎవరితోనో సెటిల్ అయిపోయిందని కొందరూ ఒకటే 'ఇదై'పోయారు. కానీ అసలు సంగతి ఏంటంటే, మాధురి తాజాగా 'ఫేస్ లిఫ్ట్' చేయించుకోడానికి వెళ్లిందని తేలిందట. రాణీ ముఖర్జీ బరువు తగ్గడం, (మోయలేక గోవింద ఇబ్బంది పడుతున్నాడని), మహిమ 'గొంతు' సరిచేయించడం,– ఇవన్నీ చూశాక మాధురీ దీక్షిత్ అమెరికా వెళ్లి 'కొత్తపాప'లా మారి వస్తే సినిమా ఛాన్స్‌లు ఎక్కువ అవుతాయని ఆశ అంటున్నారు.**



మాట్లాడితే చాలు స్వర్గాధిపత్యం లభించినట్లు పొంగిపోవటం లేదు? ఇతనికేమైంది ఒక్కసారి కూడా తనకేసి చూడడేం? తను తలచుకుంటే నిమిషంలో అతడిని పాదాక్రాంతుణ్ణి చేసుకోలేదూ?'

''ఎంతో మందిని స్వప్న లోకాల్లో విహరింపజేసే నీ అందం ఇతడి ముందు ఎందుకూ పనికిరాలేదు కదా!'' అంది మల్లిక కవ్వింపుగా.

''ఏమన్నావ్?'' రోషంగా తలెత్తింది సుందరి.

''అవునే! మన బుద్ధుడు తలెత్తి కూడా చూడని నీ అపూర్వ లావణ్యం ఎందుకూ?... వేస్ట్.''

''నోర్ముయ్!'' కోపంగా అరిచింది సుందరి.

''అంత కోపం ఎందుకే! వున్న మాటేగా?''

''ఏమిటీ వున్న మాట? అందరి కంటే కాస్త భిన్నంగా వున్నంత మాత్రాన మగాడు కాకపోతాడా ఏం? నేను తల్చుకుంటే నిమిషంలో అతణ్ణి నా పాదాల చెంత పడేయగలను!''

''బెట్?''

''బెట్!'' పట్టుదలగా అంది సుందరి.

ooo

''మాస్టారూ!'' ఎవరిదో కంఠం వీణ మీటినట్టు వినిపించడంతో ఉలిక్కిపడి తలెత్తాడు ప్రవీణ్.

సుందరి! తన స్వప్న సుందరి!!

ఒక్క క్షణం అతడి కళ్ళల్లో మెరుపులు మెరిశాయి.

''తెలుగులో నేను చాలా పూర్ అండీ! కాస్త తెలీనివి చెబుతారేమోనని...'' మధ్యలోనే ఆపుజేసి ఆశగా కళ్లలోకి చూసిందామె.

''అలాగే. దానికేం భాగ్యం? మీరెప్పుడు కావాలంటే అప్పుడు మా యింటికి వస్తుండండి'' అంటూనే తన అడ్రస్ రాసిచ్చాడు ప్రవీణ్.

తనకు కుదరదనీ, ఇంకెక్కడైనా చూసుకోమనీ అంటాడనుకుంది సుందరి. అతనంత తేలిగ్గా ఒప్పేసుకునే సరికి విజయ శిఖరం తొలిమెట్టు ఎక్కినట్టు ఫీలయ్యిందామె.

''రేపు సాయంత్రం ఆరుగంటలకు వస్తానండీ! మీరు ఇంటి దగ్గరే వుంటారుగా.''

''ఉంటాను మీకోసం'' చిన్నగా నవ్వి అన్నాడు.

''అయితే మరి నేను వెడతానండీ''

''అలాగే.''

సుందరి వెళ్లిపోయింది. దృష్టిపథం నుంచి ఆమె దాటిపోయే వరకూ అక్కడే నిలబడి తర్వాత ఇంటి దారి పట్టాడు ప్రవీణ్. 'ఈరోజు ఎంత సుదినం! తన కలల రాకుమారి, తన ఆరాధ్య దేవత తనతో మాట్లాడింది. అదీ తనకు తానుగా.'

అసలు సుందరిని తను మొదటిసారిగా చూసినప్పుడే మనసు పారేసుకున్నాడు. కానీ ఆమె ధనవంతుల అమ్మాయి అని, పొగరుగా వుంటుందనీ తెలిసి తన ఆరాధనను తనలోనే దాచేసుకున్నాడు. ఆమె అంటే లక్ష్యం లేనట్టు మసులుకోసాగాడు. అదే తనకు వరమైంది. తమ పట్ల నిర్లక్ష్యంగా వుండే అబ్బాయిలనే ఇష్టపడతారట అమ్మాయిలు. ఎవరో రాయగా చదివాడు తను. అది అక్షరాల నిజం.

గాలిలో తేలిపోతోంది ప్రవీణ్ హృదయం.

ooo

''వరూధిని అంత అందగత్తె తనంత తానుగా వలచి వస్తే ప్రవరాఖ్యుడు ఎందుకు నిరాకరించాడో నాకు అర్థం కాలేదండీ!'' అంది సుందరి.

''ఏముందీ! ప్రవరుడు ఒక సద్బ్రాహ్మణ వంశంలో పుట్టాడు. తన వంశ గౌరవానికి కళంకం తెచ్చేపని అతడు ఎన్నటికీ చేయడు'' అన్నాడు ప్రవీణ్ పుస్తకంలోంచి తలెత్తకుండానే. ఎందుకో ఆమెతో మాట్లాడాలంటే సంకోచంగా వుందతనికి.

''ప్రవరాఖ్యులు అప్పుడే కాదు, ఇప్పుడూ వున్నారు.''

''ఎవరు? ఎక్కడ?'' అన్నాడు ప్రవీణ్. ఈసారీ అతడు ఆమెకేసి చూడలేదు. అసలా పార్య భాగాన్ని ఆమెకు వివరించి చెప్పడానికే ఇబ్బందిగా వుందతడికి.

''ఒక్కసారి నాకేసి చూడండీ'' అంది సుందరి.

అప్రయత్నంగా తలెత్తి ఆమెకేసి చూశాడతను.

ఆకుపచ్చని చుడీదార్, తెల్లని వల్లెవాటు. ఆకుపచ్చని బ్యాండ్ పెట్టి వదిలేసిన వుంగరాల జుత్తు, పైభాగం నుంచి దృష్టి మళ్లించడానికి ప్రయత్నిస్తున్నట్టున్న బంగారు చైను, చెమటకు నుదుటికి అతుక్కుపోయిన ముంగురులూ, మంచులో తడిసిన పద్మంలాంటి వదనం...

అతి ప్రయత్నం మీద చూపులు మరల్చుకున్నాడు ప్రవీణ్.

''ఆ ప్రవరాఖ్యుడు ఎవరో కాదు మీరే!'' అంది సుందరి కొంటెగా.

''సుందరీ!'' విభ్రాంతిగా ఆమెకేసి చూశాడు.

''అవునండీ మాస్టారూ! మీరంటే నాకెంతో ఇష్టం. డాడీ నాకోసం ఎందరో కోటీశ్వరుల అబ్బాయిలను చూస్తున్నాడు, కాని నేను పెళ్లి చేసుకునేది డబ్బుని కాదుగా.''

''మరి!''

''ఇలాంటి అందాన్ని'' అంటూనే చటుక్కున ప్రవీణ్ బుగ్గపై ముద్దుపెట్టింది సుందరి.

నిర్ఘాంతపోయాడు ప్రవీణ్.

''ఐ లవ్ యూ ప్రవీణ్'' అంది మత్తుగా అతని కళ్లలోకి చూస్తూ.

''సుందరీ! నేనెంతో అదృష్టవంతుణ్ణి'' అంటూనే ఆమెను చుట్టేసి ముఖం మీదకు వంగబోయాడు ప్రవీణ్.

''ఇప్పుడు కాదు'' అంది సుందరి అతడిని నెట్ట



## కనెక్షన్ కావాలి

***బెం**గుళూరు రోజుల్నుంచి సుమన్ రంగనాథ్‌కి బోల్డెన్ని కనెక్షన్లున్నాయి. ఐతే వాటి గురించి ఎవరేమి అడిగినా ఆమె 'ఎస్' అనీ, 'నో' అనీ చెప్పలేదు. (ఇది రాహుల్ రాయ్ ముందుకాలం సంగతి లెండి) రాహుల్ కనెక్షన్ బలపడ్డాక 'సుమన్ యమా సెక్యూర్డ్'గా ఫీలైపోయింది. కానీ రాహుల్‌తో బెడిసి కొట్టడంతో జావేద్ అక్తర్ సుపుత్రుడు ఫర్హాన్‌తో కనెక్షన్ పెంచింది. సంవత్సరం గడిచే సరికి ఎవ్వరూ 'మిస్టర్ పర్ఫెక్ట్' కాదని సుమన్‌కి అర్థమైందిట. దీంతో ఇది కూడా కట్ అయిపోయింది. నాకిప్పుడు కొత్త 'కనెక్షన్' కావాలి. అంతటి మగ ధీరుడి కోసం ఎదురు చూస్తున్నా అని తన ఫ్రెండ్స్‌తో చెప్పుకొని వాపోయిందట. ఎవరన్నా ట్రై చేయగలరేమో చూడండి మరి!*

వేస్తూ.

"మరెప్పుడూ?"

"పెళ్లయ్యాక" నవ్వింది మధురంగా.

"ఓకే. ఓకే."

"ఏదైనా పిక్చర్‌కి వెడదాం మాస్టారూ!"

"అలాగే. నేనే అడగాలనుకుంటున్నాను. నువ్వే అడిగావు" అంటూ బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు ప్రవీణ్.

సుందరి లేచి అద్దంలో కనిపిస్తున్న తన ప్రతిబింబం కేసి గర్వంగా చూసుకొంది.

 OOO

"నేను గెల్చినట్టుగా ఒప్పుకుంటున్నావా?" అడిగింది సుందరి.

మల్లిక తల అడ్డంగా వూపింది. "ఏమో నాకు నమ్మకం లేదు. అతనూ నీలాగే నాటకం ఆడుతుండవచ్చు."

'నీకా అనుమానం ఎందుక్కలిగింది అసలు?'

"ఇన్నాళ్లూ అతని ప్రవర్తనను బట్టి. ఎంత రిజర్వ్‌డ్‌గా వుండే వాడు! ఒక్కసారిగా మారిపోవడం అసంభవం!"

"ఈ సుందరి తల్చుకుంటే అసంభవాలను కూడా సంభవాలుగా చేయగలదు" గర్వంగా అంది సుందరి.

మల్లిక క్షణంపాటు మౌనంవహించింది. తర్వాత అడిగింది.

"అయితే మీ బావకేం చెబుతావ్? మేస్టార్ని ప్రేమిస్తున్నావుగా మరి?"

సుందరి విరగబడి నవ్వింది.

"సమాధానం చెప్పకుండా ఏమిటా నవ్వు?"

ఉడుక్కుంది మల్లిక.

"ముగింపు ముందే చెప్పేస్తే కథలా రక్తి కడుతుంది? వెండి తెరమీద తర్వాత చూడాల్సిందే."

"ఏమిటి వెండి తెర అంటున్నారు? సినిమా ప్రోగ్రాం కాని వేశారా?" అడిగాడు అప్పుడే అక్కడికొచ్చిన ప్రవీణ్.

"మరే..." అంది సుందరి.

"ఇదన్యాయం. నాతో చెబితే నేనూ వచ్చేవాణ్ణి కదా."

"నేను రావటం లేదండీ మాస్టారూ!" అంటూ అక్కడి నుంచి తప్పుకుంది మల్లిక.

OOO

రాజశేఖరం ఆ వూళ్లో కోట్లకు పడగెత్తిన పారిశ్రామికవేత్త. సుందరి అతని గారాల కూతురు. ఆమె చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. మళ్లీ పెళ్లి చేసుకుంటే ఆ వచ్చినామె సుందరిని సరిగ్గా చూడదనే భయంతో రాజశేఖరం మళ్లీ పెళ్లి చేసుకోలేదు. సుందరిని ఆమె మేనత్తే పెంచి పెద్ద చేసింది. ఆమెకు ఒక కొడుకును మాత్రం మిగిల్చి పెళ్లయిన నాలుగేళ్లకే యాక్సిడెంట్‌లో చనిపోయాడు ఆమె భర్త. అప్పటి నుంచీ ఆమె అన్నగారి ఇంట్లోనే వుంటోంది. కొడుకు అమెరికాలో ఉన్నత విద్య నభ్యసిస్తున్నాడు.

తన ఏకైక పుత్రిక సుందరి. రెండు ఎస్టేట్లకు వారసురాలు. అమెరికాలో వున్న బావను మరచి ఒక సాధారణ వ్యక్తిని ప్రేమిస్తోందని తెలిసింది రాజశేఖరానికి. అందుకనే ఆరోజు బయటకు వెళ్లకుండా కూతురు రాకకోసం నిరీక్షిస్తూ హాల్లోనే కూర్చున్నాడు. గంటలు గడుస్తున్నా ఇంటికి చేరని సుందరి మీద అతనికి కోపం పెరిగిపోతోంది.

చివరకు రాత్రి పది గంటలు కావస్తుండగా వచ్చింది సుందరి.

'ఇంతవరకూ ఎక్కడున్నావురా కన్నా!' సౌమ్యంగానే అడిగాడు రాజశేఖరం.

"ఒక ఫ్రెండ్‌తో పిక్చర్‌కు వెళ్లాను డాడీ!" చెప్పింది సుందరి.

"ఎవరా ఫ్రెండ్? ఆ లెక్చరర్ గాడేనా?" కోపంగా అడిగాడు రాజశేఖరం.

సుందరి గతుక్కుమంది.

"మీకెలా తెలిసింది డాడీ!"

"ఊరంతా మీరే కనిపిస్తుంటే తెలియకుండా వుంటుందా?"

"నిజమే డాడీ! అతనితోనే వెళ్లాను."

"అయితే నీ ఉద్దేశ్యం ఏమిటి? బావను పెళ్లి చేసుకోవడం నీకు ఇష్టం లేదా?"

'ఈరోజుకి నన్ను వదిలేయండి డాడీ! అంతా మీకు రేపు ఉదయం చెబుతాగా! ఒక్క విషయం మర్చిపోకండి డాడీ! నేను మీ కూతుర్ని' అంటూనే తన గదిలోకి వెళ్లిపోయింది సుందరి.

రాజశేఖరం చిన్నగా నవ్వి తలూపాడు. ఆమె అతణ్ణే చేసుకుంటానంటే ఏం చేయాలో ముందుగానే ఆలోచించి వున్నాడతను.

OOO

"మాస్టారూ! మీతో మాట్లాడాలి. లోపలకు రావచ్చా?" గుమ్మం దగ్గరే నిలబడిపోయింది మల్లిక.

ఎప్పుడూ తన ఇంటికి రాని మల్లికను చూస్తూనే ఆశ్చర్యపోయాడు ప్రవీణ్.

"రండి మల్లికా అక్కడే వున్నారే! లోపలికి రండి. వెల్‌కమ్!" అని సాదరంగా ఆహ్వానించాడామెని.

"మాస్టారూ! మీ విషయంలో నేను చాలా మూర్ఖంగా ప్రవర్తించాను నన్ను క్షమించండి."

"చూడండి మల్లికా! మీరేం మాట్లాడుతున్నారో నాకు అర్థం కావట్లేదు."

"సుందరికీ, మీకూ మధ్య ప్రేమ చిగురించడానికి కారణం నేనే సార్!" అంటూ తామిద్దరూ వేసుకున్న పందెం గురించి వివరంగా చెప్పింది.

"ఇందులో మీరు చేసిందేదీ లేదు మల్లికా? ఆమెను నేను మొదటి నుంచీ ప్రేమిస్తున్నాను."

ఆశ్చర్యంగా చూసింది మల్లిక.

"మీ ఫ్రెండ్ తత్వం తెలిసి నా ప్రేమను నాలోనే దాచుకున్నాను. ఆమె తనంత తనే బయట పడాలని నేను చేసిన ప్రయత్నం ఫలించింది."

"కాని మీరు ప్రేమిస్తున్నంత ఇదిగా సుందరి మిమ్మల్ని ప్రేమించడం లేదేమోనని నా అనుమానం" అన్నది.

ప్రవీణ్ చిన్నగా నవ్వాడు.

''ప్రేమించకపోతే ఏ అమ్మాయి ఏ అబ్బాయి వెంటా సినిమాలకీ, షికార్లకీ వెళ్లదు.''

అతని అమాయకత్వానికి జాలేసింది. సుందరిలో వున్నది ప్రేమ పూరితమైన స్త్రీ హృదయం కాదని, కరుడు గట్టిన కఠిన శిల అనీ చెప్పాలనిపించింది. కాని అతణ్ణి బాధ పెట్టడం ఇష్టం లేక వెళ్లిపోయింది.

సుందరినే విషయం అడగాలని నిర్ణయించుకున్నాడతను. కాని ధైర్యం చాల్లేదు.

వారం రోజులు గడిచాయి. ఆరోజు ఉదయమే సుందరి వచ్చింది.

''మాస్టారూ! ఇదిగోండి'' అని తన వెడ్డింగ్ కార్డును అందించిందామె.

'వధువు: చి. సుందరి, వరుడు: చి. కుమార్' అని వుంది అందులో.

అది చూసిన ప్రవీణ్ మొహంలో రంగులు మారాయి. కోపంతో వూగిపోతున్నాడు. జరిగిన మోసాన్ని జీర్ణించుకోలేక-

''సుందరీ నన్నెందుకు మోసగించావ్?'' అన్నాడు ఆవేశంతో వూగిపోతూ.

''మాస్టారూ! దయచేసి సుందరిగారూ! అని పిలవండి ఇకనుంచి'' అనేసి రివ్వున వెళ్లిపోయింది సుందరి.

ఆ రోజే సుందరి వివాహం. ఎక్కడికీ వెళ్లకుండా ఇంటి దగ్గరే వుండిపోయాడు ప్రవీణ్. ఆమె తననలా ఎందుకు వంచించింది? అన్న ప్రశ్నకు సమాధానం మల్లిక నుంచి లభించింది.

'ఇప్పుడు తనేం చేయాలి? సుందరి తనది కాదనే పచ్చి నిజం జీవితాంతం తనను వేధిస్తుంటే తను జీవించగలడా?' అవే ఆలోచనల్తో రాత్రి వరకూ గడిపాడు.

ఈపాటికి సుందరి పెళ్లిపీటల మీద ఆ కుమార్ గాడి పక్కన పెళ్లి కుమార్తె అలంకరణలో మెరిసిపోతూ వుంటుంది.

ప్రవీణ్ చూపులు టేబుల్ మీదున్న స్లీపింగ్ పిల్స్ బాటిల్ మీద పడ్డాయి. చటుక్కున దాన్ని చేతుల్లోకి తీసుకున్నాడు. 'అవును ఇలాగే జరగాలి. సుందరిని పొందలేని బ్రతుకు వృథా!' అనుకుంటూ మాత్రల్ని చేతుల్లోకి ఒంపుకొని మింగబోతున్నాడు. ఇంతలో తలుపులు భళ్లున తెరుచుకున్నాయి. సుడిగాలిలా లోపలికి వచ్చేసింది మల్లిక.

మాత్రలన్నింటినీ మొత్తంగా మింగబోతున్న ప్రవీణ్ చేతిని విసురుగా నెట్టేసింది.

''ఎంత పని చేస్తున్నారు మాస్టారూ! ఆ దుర్మార్గురాలి కోసం, ఆ కఠిన శిల కోసం మీ నిండు జీవితాన్ని బలిద్దామనుకున్నారా? ఎందరినో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాల్సిన మీరు, మీ బాధ్యతను మరచి, ఈ లోకాన్ని వదిలిపోదామనుకున్నారా? చూడండి మాస్టారూ! ప్రేమ కంటే కర్తవ్యం గొప్పది కదూ! మీరు ఒకే అంటే మీ కష్ట సుఖాల్లో భాగం పంచుకోవడానికీ, జీవితాంతం మీ వెంట నడవడానికి నేనున్నానండీ!'' అంది మల్లిక అభ్యర్థనగా.

స్త్రీ హృదయంలోని రెండు కోణాల్ని ఒకే సారి దర్శించింది చైతన్యం పొందిన ప్రవీణ్ అంతరంగం.

అంతవరకూ అతని హృదయంలో నిండి వున్న సుందరి రూపం అదృశ్యమై ఆ స్థానంలో మల్లిక నిలిచింది.

కళ్లెత్తి ఆమెకేసి అనురాగంగా చూశాడు.

'ఛాయ తక్కువైతేనేం మల్లిక హృదయం తెల్లగా స్వచ్ఛంగా లేదూ!''

ప్రవీణ్ పెదవుల మీద హాస్యరేఖ మెరిసింది. మరుక్షణం అతని చేతులు మల్లికను చుట్టేశాయి.

# ఆంధ్రజ్యోతి

## సచిత్ర వారపత్రిక

## రంజని-కుందుర్తి అవార్డు: 1999

వచన కవితా పితామహుడు కుందుర్తి సంస్మరణలో భాగంగా 1984 నుంచీ పదిహేనేళ్లుగా నిరాటంకంగా ప్రతి ఏటా యువకవులను, కవయిత్రులను ప్రోత్సహించేందుకు 'రంజని' ఏ.జి. ఆఫీసు, తెలుగు సాహితీ సమితి 'రంజని – కుందుర్తి అవార్డు' పేరిట జాతీయ స్థాయితో తెలుగులో వచన కవితల పోటీ నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం రంజని, 'ఆంధ్రజ్యోతి వార పత్రిక'తో కలిసి, సంయుక్తంగా పోటీలను నిర్వహిస్తోంది.

★ **1999 మొత్తం అవార్డు సొమ్ము 2,500 రూ.లు.**

ఈ సంవత్సరం అత్యుత్తమ కవితకి 1,000 రూపాయలు, యోగ్యతా పత్రం, ఉత్తమ కవితకి 500 రూపాయలు, యోగ్యతా పత్రం, పది మంచి కవితలకు ఒక్కొక్క దానికి 100 రూపాయలు, యోగ్యతా పత్రాలు.

### నిబంధనలు:

కవిత ముప్పై పంక్తులకు మించక సామాజిక స్పృహ కలిగి ఉండాలి. ★ ఇంతవరకూ ప్రచురణ, ప్రసారం కానివి, దేనికీ అనువాదం, అనుక(స)రణ కాని వచన కవితల్ని మాత్రమే పంపాలి. ఇందుకు సంబంధించిన హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి. ★ ఒకరు ఎన్ని కవితలైనా పంపవచ్చు. ★ కవితని కాగితంపై ఒకే వైపు రాయాలి. ★ కవిత ఉన్న కాగితంపై తమ పేరు, విలాసం, ఏదీ రాయకూడదు. ★ పూర్తి పేరు, చిరునామా తదితర వివరాలు హామీ పత్రంలో మాత్రమే పేర్కొనాలి. ★ ఫలితాలు విజేతలకు నేరుగాను, పత్రికా ముఖంగానూ తెలియజేస్తాం. ★ ఎంపికైన కవితలను ప్రచురించే హక్కు రంజనిదే. ★ న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయం. కవితలను 30-9-99లోగా మాకు పంపించాలి.

కవితలను పంపవలసిన చిరునామా:
**ప్రధాన కార్యదర్శి,**
**రంజని, తెలుగు సాహితీ సమితి, ఏ.జి. ఆఫీసు,**
**హైదరాబాద్ – 500 004 అనే చిరునామాకు పంపాలి.**